# 8వ పఠనము
# పరిశుద్ధాత్ముని యొక్క శక్తి

## పరిశుద్ధాత్మ ఎవరు?

పరిశుద్ధాత్మ దేవుడైయున్నాడు. మూడు భాగములు గల ఒకేఒక్క దేవుడు;

> తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు (యేసు) మరియు పరిశుద్ధాత్మ యైన దేవుడు.

దీనిని అర్థము చేసుకొనుటకు ఒక ఏపిల్‌ను గూర్చిచూస్తే, గ్రహించగలము. దానిని చర్యము, మాంసము మరియు లోతట్టుభాగము ఒక ఏపిల్ మూడు భాగములు. పరిశుద్ధాత్మ ఒకవ్యక్తి, కాని శక్తికాదు లేక చీకటి గల ప్రభావము. పరిశుద్ధాత్మను ఎల్లప్పుడు "అతడు" అని మాట్లాడుదుము గాని "అది" కాదు.

> "మీరు నన్ను ప్రేమించిన యెడల నా ఆజ్ఞలను గైకొందురు. నేను తండ్రిని వేసుకొందుము, మీ యొద్ధ ఎల్లప్పుడు నుండుటకై ఆయన వేరొక ఆదరణకర్తను, అనగా సత్య స్వరూపియగు ఆత్మను మీకను గ్రహించును. లోకము ఆయనను చూడదు. ఆయనను ఎరుగదు గనుక ఆయనను పొందనేరదు; మీరు ఆయనను ఎరుగుదురు. ఆయన మీతో కూడా నివసించును, మీలో ఉండును". (యోహాను 14:15-17)

## పరిశుద్ధాత్మ మనకు ఎందుకు అవుసరము?

1. పరిశుద్ధాత్మ మన పాపస్థితిని తెల్పి, దేవుని గూర్చిన అవుసరత ఉండవలెనని చూపును. (యోహాను 16:7-11)

2. ఆయన ఇంకను దేవుని కుటుంబములో జన్మించుటకు సహాయపడి, మన దేవునికి

తిరిగి జన్మించినపుడు దేవునికి మన ఆత్మలు నివసించును (యోహాను 3:5–8; 2 కొరింథీ 3:6)

3. యేసు చనిపోయి తిరిగిలేచి ఆయన తండ్రికుడి పార్శ్వమున కూర్చుండి యున్నను, పరలోకమునకు ఎక్కిపోయెను. ఆయన పని చిరకాలము కొనసాగబడును. పరిశుద్ధాత్మ పొందువరకు యేసు తన పనిని భూమిపై మొదలు పెట్టెను. లూకా 21:23. అయితే పరిశుద్ధాత్మనుచే అతడు నింపబడును, ఎందుకనగా, దేవుడు అయనత పని చేయుటకు స్థిరపరచును.

యేసు తన శిష్యులకు తనపనిని చేయువలెనని శిక్షణను అనుగ్రహించెను, అనగా ఆయనకు ఉన్నశక్తియు వారికి కావలెను. పై నుండి వారికి శక్తి అనుగ్రహింపబడువరకు వారు కనిపెట్టియుండవలెను, అనగా పరిశుద్ధాత్మచే నింపబడుటకు, లేక బాపిస్మము పొందవలెను (అపో 1:4,5,8)

యేసు పరలోకమునకు ఎక్కిపోయి, తండ్రి వద్ద నుండి తన మహిమను పొందియున్నట్లు, తండ్రియైన దేవుడు వాగ్ధానము ఇచ్చి యున్నాడు (లూకా 24:46–49; యోహాను 16:7) పరిశుద్ధాత్మచే నింపబడుట లేక బాప్తిస్మము పొందుట అనగా ఆ వ్యక్తి సంపూర్ణముగా దేవుని అత్యంత హెచ్చైన శక్తిని పొందినాడని, అతడు సంపూర్ణ పరిశుద్ధమైన జీవితమును పొంది దేవుని కొరకు జీవించగలవాడని అర్ధము. అది ఒక ద్వార మార్గము గుండా సామాన్య ప్రకృతిరూపములో క్రైస్తవుని నుండి అత్యంత హెచ్చైన దేవుని శక్తి పొందుట అని అర్ధము.

## ఈ శక్తి ఈనాడు పొందగలమా?

పరిశుద్ధాత్మను కేవలము యేసు ఈ భూమిని వదలి వెళ్ళిపోయిన తరువాత ఉన్నవంశముల వారికి మాత్రమే ఇయ్యబడలేదు, అది నిజక్రైస్తవులందరికీ వాగ్ధానమే. ఎవరైతే అడుగుదురో అట్టివారి కందరికి ఈ శక్తి అనుగ్రహింపబడును. మన రక్షణ కొరకు పరిశుద్ధాత్మ మాత్రమే దిగి వచ్చుట కాదుగాని, దేవుని పని ఎల్లప్పుడు శక్తివంతముగా కొనసాగించుటకు ఇయ్యబడెను;

> "మీరు మారు మనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసుక్రీస్తు నామమున బాప్తిస్యము పొందుట; అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము పొందుదురు. ఈ వాగ్ధానము మీకును, మీ పిల్లలకును దూరస్థులందరికిని,

అనగా ప్రభువైన మన దేవుడు తన యొద్దకు పిలిచిన వారికందరికిని చందునని వారితో చెప్పెను" (అపో 2:38,39)

## పరిశుద్ధాత్మ నాకు ఏమిచేయును?

పరిశుద్ధాత్మ నీవు ఏదైనా చేయుటకు బలవంతము చేయుడు. మనము దేవుని రాజ్యములోనికి జన్మింపకమునుపు, సాతాను చేతిలో మనము కీలు బొమ్మయైయున్నాడు. మనము తిరిగి జన్మించిన తరువాత ఈ తీగెలు తెలిపోయెను. అయితే ఆ తీగెలు తీసుకొని దేవుడు, మరలా ఏ మాత్రము పనిచేయుడు. అయితే దేవుడు తన పరిశుద్ధాత్మను మనకు అనుగ్రహించును, ఆయననులోనికి రానిచ్చిన్నట్లైతే జరుగును. దేవుని చిత్తమును చేయుటకు బలవంతము చేయడు. మనమే నిర్ణయించుకొనవలెను. దేవుడు మనకు నిర్ణయించుకొనవలెను. దేవుడు మనలను నడిపించుటమేకాక, ఆయన మనలను నిండి, పరిశుద్ధాత్మతో ఆయన బలపర్చును.

## మనము ఎట్లు పరిశుద్ధాత్మచే నింపబడుగలము లేక బాప్తిస్మము పొందగలము?

పరిశుద్ధాత్మ గాలివలే ఉదాహరించబడినది (యెహాను 3:8) ఎవ్వరూ ఆగాలిని తన ఆధ్వర్యములో ఉంచుకొనలేడు, కాని ఆ గాలి వీచున చోట వెల్ల ఆయన పరిశుద్ధాత్మను అను భవించగలము. మన కిటికీలు మరియు ద్వారములు ఇంటిలోనికి వచ్చుటకు మరియు పరిశుద్ధాత్మ మన జీవితములలోనికి వచ్చుటకు ఆహ్వానించగలము. మన జీవితమందు అన్ని చోట్లను దేవునిని వచ్చుటకు ద్వారము తెరచి ఉంచుటనుబట్టి యేసుక్రీస్తు మన జీవితములో ప్రభువుగాను ఆ పై పరిశుద్ధాత్మ మన జీవితములో నివసింపగలడు. ఎక్కడైతే పాపము ఉన్నదో, ఎవరైతే ఆహ్వానించలేదో, అడుగలేదో, అట్టివారికి, అట్టి చోట్ల ఆయన ఆహ్వానింపబడదు.

యేసు చెప్పెను :

"ఆ పండుగలో మహాదినమైన అంత్యదినమున యేసు నిలిచి ఎవడైనను దప్పిగొనిన యెడల నా యెద్దకు వచ్చి దప్పితీర్చుకొనవలెను. నా యందు

విశ్వాసముంచువాడెవడో లేఖనము చెప్పిన్నట్లు వాని కుడుపులో నుండి జీవజలనదులు పారునని బిగ్గరగా చెప్పెను. తన యందు విశ్వాసముంచువారు పొందబోవు ఆత్మను గూర్చి ఆయన ఈ మాట చెప్పెను యేసు ఇంకను మహిమ పరచబడలేదు గనుక ఆత్మ ఇంకను అనుగ్రహింపబడి యుండలేదు.

## యేసు ఇంకను చెప్పెను :

"అటువలె మీరును అడుగుడి, మీకియ్యబడును. వెదకుడి దొరుకును. తట్టుడి మీకు తీయబడను. అడుగు ప్రతివానికియ్యబడును. వెదకువానికి దొరకున. తట్టువానికి తీయబడునని మీతో చెప్పుచున్నాను. మీలో తండ్రియైనవాడు తన కుమారుడు చెప్పునడిగితే చెప్పుకు ప్రతిగా పాము ఇచ్చునా? గుడ్డునడిగితే తేలునిచ్చునా? కాబట్టి మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి ఈవులనియ్య నెరిగియుండగా పరలోకమందున మీ తండ్రి తన్ను అడుగువారికి పరిశుద్ధాత్మను ఎంతో నిశ్చయముగా అనుగ్రహించుననెను" (లూకా 11:9-13)

## అన్యభాషలు గూర్చి ఏమిటి?

నీవు పరిశుద్ధాత్మతో నింపబడినపుడు, నీవు ఇతర భాషలతో మాట్లాడుట సర్వసాధారణకరము (అన్యభాషలు అందురు. ) వాటిని నీవు ఎపుడూ నేర్చుకొనలేదు. దీని గూర్చి భయపడనవసరములేదు. దేవునితో పరిశుద్ధాత్మదే నీతో మాట్లాడుచున్నాడు. నీవు అన్యభాషలలో మాట్లాడునపుడు, బైబిలు చెప్పునదేమనగా నీకు క్షేమాభివృద్ధి (కట్టబడుట) జరుగును
(1 కొరింథీ 14:1-5)

## నీవు ఒక్కసారి మాత్రమే నింపబడితివా?

అపోస్తలుడైన పౌలు ఇలా వ్రాయుచూ, "ఆత్మలో నింపబడుడి" అని ఎఫెసీ 5:18లో, మనము ఎల్లపుడు పరిశుద్ధాత్మచే నింపబడుచునే యుందుమని తెలియపర్చబడెను. అది అనుదినము ఎల్లకాలము ఉజ్జీవింపబడుచునే యుండుట, అని అర్థము. మన జీవితములు జరుగుచున్నకొలది దేవుని పరిశుద్ధాత్మ కొరకు తెరచియుంచవలెను.

## పరిశుద్ధాత్మ మనకొరకు ఏమిచేయును?

ఆయన మనకు ఇచ్చునది ఏమనగా :

1. యేసుక్రీస్తునకు దేవుని రాజ్యము కొరకును చెందిన శక్తి (యెహోను 3:5-8 రోమా 8:9,16,17).
2. యేసుకు అవుసరమగు రీతిలో జీవించుటకు శక్తి (ఎఫెసీ 3:16, రోమా8:11,14)
3. దేవునికి సాక్షులుగా ఉండుటకు శక్తి (అపో 1:8; 1 కొరింథీ 2:4,5)
4. దేవుని మార్గములు మరియు దేవునిని గూర్చి అర్ధము చేసుకొనుటకు శక్తి (ఎఫెసీ 1:17-21; 1 కొరింథీ 2:9-16 యోహాను 16:13-15).
5. దేవుని ప్రార్ధించుటకు శక్తి (రోమా 8:26,27)
6. దేవునితో మరియు ఇతర క్రైస్తవులతో సహవాసము కలిగియుండుటకుట శక్తి (ఫిలిప్పీ 2:1,2)
7. ప్రాచీనపాప స్వభావము, పాపము, మరణము, సాతాను ప్రపంచముపై జయంచుటకు శక్తి (2 కొరింథీ 3:17, 1యెహోను 4:4; రోమా 8:2; గలతీ 5:16)
8. నిరీక్షిణ మరియు ప్రేమకు గల శక్తి (రోమా 5:5; రోమా15:13)

## ప్రశ్నలు మరియు అంశములు :

1. నిన్ను ఎవరు పరిశుద్ధాత్మచే నింపబడుట లేక బాప్తిస్మము నిచ్చుదురు? (మార్కు 1:7,8)
2. మన కొరకు పరిశుద్ధాత్మ చేయు మూడు సంగతులు ఏమిటీ? (యోహాను 14:26, యోహాను 16:13)
3. తండ్రి యొక్క వాగ్దానమును పొందుట వలన ఫలితము ఏమిటి? (అపో 1:8)
4. పరిశుద్ధాత్మ ఎక్కడ నివసించుట జరుగును? (1 కొరింథీ 3:16)

దానికి ప్రతిఫలముగా మనము ఎలా జీవించుదుము? (1కొరింథీ 6:19,20)

5. తొమ్మిది విధములైన పరిశుద్ధాత్మ వరములు ఏమిటీ, మరియు వాటిని ఎవరు ఇచ్చుదురు ప్రతి మానవుని ఏమిటి? (1 కొరింథీ 12:8-11).

6. ఎవరికి ఆ వరములు ఇవ్వబడును మరియు వారి సంకల్పము ఏమిటి? (1 కొరింథీ 12:7)

7. పరిశుద్ధాత్మ యొక్క తొమ్మిది ఫలములు ఏమిటి? (గలతీ 5:22,23)

8. తండ్రి కోరుకును ఆరాధన ఏట్లా ఉండవలెను? (యోహాను 4:23,24)

9. గలతీ 5:16-18,25 ను చదివి వాటి ప్రకారముగా ఈ క్రిందినున్న ప్రశ్నలకు సమాధానము వ్రాయుము.

   ఎ) పాప ఆశలు మరియు పరిశుద్ధాత్మ స్వభావమును ఒక్కటేరీతిగా నున్నవా?

   బి) మనము ఎవరిచే నడిపింపబడుదుము?

10. పరిశుద్ధాత్మ క్రియలను జరుగకుండా మనము అభ్యంతర పర్చు మార్గములు మూడు ఏమిటి? (1 థెస్స 5:19; ఎఫెసీ 4:30 అపో 7:51)

## ప్రార్థన :

సర్వశక్తుడైన దేవా; నీ పరిశుద్ధాత్మ అనవరమును బట్టి మీకకు వందనములు నీ వరముతో నా అవుసరత ఏమిటోచూచుచున్నాము. నీకు ఎదురుగా ఏ పాపమైనను క్షమించుదువని నేను చూచుచున్నాను. నీక్షమాపణ కొరకు వందనములు. నా జీవితమును నీకు ఉత్సాహముతో అప్పగించుకొనుచున్నాను. నీవు చేయనున్న పనిని చేయుటకు నన్ను నీ ఆత్మతో నింపుమని అడుగుచున్నాను. ఇలా అడుగు ప్రతీ వానికి దయ చేయదువని వాగ్ధానము చేసినందులను నీకు వందనములు. నేను వాటిని యేసు నామమున అడుగుచున్నాను. ఆమెన్.